నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం మే 13, 2024 www.navatelangana.com

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రం లోని ఎమ్మార్సీ పాఠశాలలో 1995- 1999 సంవత్సరంలో 5వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాల ఆవరణలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో తమకు చదువులు చెప్పిన గురువులతో సమావేశం నిర్వహించి తమ పూర్వ మధురమధులను నెమరు వేసు కున్నారు. పాఠశాలలో విద్యార్థుల పట్ల గురువులు చూపిన ప్రేమను రాగాలను , పూర్తి విద్యార్థులతో కలిసిమెలిసి ఆడి పాడిన ఆటలను గుర్తు చేసుకొని ఆనందం వ్యక్తీ చేశారు. ఈ సందర్భంగా గురువులను శాలువార్ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల హెచ్‌ఎం జైపాల్ రెడ్డి ,గురువులు వందెంకృష్ణారెడ్డి ,కృష్ణారెడ్డి, లక్ష్మణ్‌నాయక్,రామకృష్ణ , సురేష్ , రావుఫ్ , ఆనంద్, మంజుల ,రాజు , స్వప్న, మల్లేష్, శ్రీను, కృష్ణ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ఊరుకొండలో ఎవరికి ఆపద వచ్చిన ఆదుకుంటా'

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందించి అన్ని విధాలుగా ఆదుకుంటానని.. ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిలబడతానని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన గుమ్మకొండ అనిత(మున్నీ) అనారోగ్యంతో బాధపడుతూ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందింది.మృతురాలి కుటుంబానికి వంగ సంతోష్ రెడ్డి 5వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన పాడి రైతు బండి శ్రీశైలం కు చెందిన పాడి ఆవు పిడుగుపాటుకు మృతి చెందింది. బాధిత రైతు కుటుంబానికి తన సొంతంగా 10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన మొల్ల గుడుసబ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వంగ సంతోష్ రెడ్డి సొంతంగా 5వేల ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలబడ్డారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంఠం యాదయ్య, టీజేఎస్ ఆలకుంట శంకర్, కాంగ్రెస్ నాయకులు మహమూద్, శ్రీకాంత్, అంజి, శివ, నరేష్, ప్రసన్నకుమార్, అశోక్, నవీన్, చందు, సాయి, శ్రీశైలం, రాఖీ, ప్రణీత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సార్వత్రిక పోరు

- నాగర్ కర్నూల్ ,మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికలకు 4004 పోలింగ్ కేంద్రాలు
- 77 48 మంది సిబ్బంది
- పోలింగ్‌కు సర్వం సిద్ధం

నవ తెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. కొడంగల్ లో 282 పోలింగ్ కేంద్రాలు 1128 మంది ఎన్నికల సిబ్బంది 29 మంది సెక్టోరియల్ సిబ్బందిని నియమించాలి. నారాయణపటలో 270 పోలింగ్ కేంద్రాలు 1080 ఎన్నికల సిబ్బంది 30 సెక్టోరియల్ సిబ్బందిని నియమించారు. మహబూబ్‌నగర్లో75 పోలింగ్ కేంద్రాలు 1100 ఎన్నికల సిబ్బంది నిర్వహించారు. అదేవిధంగా 31 మంది సెక్టోరియల్ అధికారులను నియమించారు. జడ్చర్లలో 274 పోలింగ్ కేంద్రాలు ఒక వెయ్యి 96 ఎన్నికల సిబ్బంది 29 సెక్టోరియల్ అధికారులను నియమించారు. దేవరకద్ర పరిధిలో 289 పోలింగ్ కేంద్రాలు 1156 ఎన్నికల సిబ్బంది 32 మంది సెక్టోరియ ల్ సిబ్బందిని నియమించారు. మక్తల్ పరిధిలో 284 పోలింగ్ కేంద్రాలు 1136 మంది ఎన్నికల సిబ్బంది 35 మంది సెక్టోరియల్ అధికారులను నియమించారు. షాద్నగర్ పరిధిలో 263 పోలింగ్ కేంద్రాలు 1052 ఎన్నికల సిబ్బంది 26 మంది సెక్టోరియల్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. గద్వాల పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలు ఒక వెయ్యి రెండు వందల పన్నెండు ఎన్నికల సిబ్బంది 34 మంది సెక్టోరియల్ సిబ్బందిని నియమించారు. అలంపూర్ నియోజకవర్గ పరిధిలో 291 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1164 ఎన్నికల సిబ్బంది 31 మంది సెప్టోరియల్ సిబ్బందిని నియమించారు. వనపర్తి జిల్లా పరిధిలో307 పోలింగ్ కేంద్రాలు ఉండగా 11:28 ఎన్నికల సిబ్బంది 31 సెక్టోరియల్ సిబ్బందిని నియమించారు. నాగర్ కర్నూల్ పరిధిలో 264 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1056 పోలింగ్ సిబ్బంది 35 మంది సెక్టోరియల్స్ ను నియమించారు.అచ్చంపేట పరిధిలో 339 పోలింగ్ కేంద్రాలు ఒక వెయ్యి 356 మంది సిబ్బంది 49 మంది సెక్టోరియల్ సిబ్బందిని నియమించారు. కల్వకుర్తి పరిధిలో 271 పోలింగ్ కేంద్రాలు ఉండగా 84 మంది సిబ్బందిని 27 మంది సెక్టోరియల్ సిబ్బందిని నియమించారు. కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో 292 పోలింగ్ కేంద్రాలు 1128 మంది సిబ్బంది 33 సెక్టోరియల్ సిబ్బందిని నియమించారు.



వనపర్తిలో..

రాజకీయ పార్టీలు ఎన్నికల రంగానికి సిద్ధం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేటితో పూర్తి కానుంది. ఉదయం 6 గంటలకు మొదలయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. ముఖ్యంగా ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా గంట సమయాన్ని పెంచారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో నెల రోజులుగా ప్రచారంలో ఉండి ఓటర్లను చైతన్యం కలిగించారు. నేడు జరిగే పోలింగ్ తర్వాత. వచ్చేనెల 4 న ఫలితాలు వెలువడే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా రెండు పార్లమెంటు నియోజకవర్గం లో ప్రముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్య పోటీ ఉన్నప్పటికీ స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తునామహబూబ్ నగర్ నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సార్వత్రిక ఎన్నికలకు అంతా సిద్ధమై నేడు జరిగే.పోలింగ్ కు ఏర్పాట్లను పూర్తి చేశాను. ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి 4004 పోలింగ్ కేంద్రాలు 7748 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. సమస్యాత్మ పోలింగ్ కేంద్రాలను గుర్తించి కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకున్నాడు. అమ్రాబాద్, పదర, లింగాల, బలుమూరు అచ్చంపేట, ఉప్పునుంతల, వంటి నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని నియమించాలి. ముఖ్యంగా వేసవి లో జరిగే ఈ ఎన్నికలకు వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున పోలింగ్ సమయాన్ని గంట పెంచారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికలను నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు కిందిస్థాయి సిబ్బందిని సమాయతం చేస్తున్నారు.

మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో సార్వత్రిక ఎన్నికలకు అంతా సిద్ధమై నేడు జరిగే పోలింగ్ కు ఏర్పాట్లను పూర్తి చేశాను. ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి 4004 పోలింగ్ కేంద్రాలు 7748 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. సమస్యాత్మ పోలింగ్ కేంద్రాలను గుర్తించి కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకున్నాడు. అమ్రాబాద్, పదర, లింగాల ,బల్మూరు,అచ్చంపేట, ఉప్పునుంతల, వంటి నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని నియమించాలి. ముఖ్యంగా వేసవిలో జరిగే ఈ ఎన్నికలకు వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున పోలింగ్ సమయాన్ని గంట పెంచారు.


మహబూబ్ నగర్‌లో..

మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సార్వత్రిక ఎన్నికలకు అంతా సిద్ధమై నేడు జరిగే.పోలింగ్ కు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి 4004 పోలింగ్ కేంద్రాలు 7748 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకున్నాడు. అమ్రాబాద్, పదర, లింగాల, బల్మూరు, అచ్చంపేట ,ఉప్పునుంతల వంటి నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని నియమించాలి. ముఖ్యంగా వేసవి లో జరిగే ఈ ఎన్నికలకు వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున పోలింగ్ సమయాన్ని గంట పెంచారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికలను నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు కిందిస్థాయి సిబ్బందిని సమాయతం చేస్తున్నారు.


వనపర్తిలో..

కళాజాత బృందంచే స్వీప్ ఓటర్ అవగాహన

- రైల్వే స్టేషన్, బస్టాండుల్లో చైతన్య కార్యక్రమాలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కళాజాత బృందం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ మరియు బస్టాండులో స్వీప్ ఓటింగ్ ప్రచార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ పర్యవేక్షణలో రెండు రవాణా ప్రాంతాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా స్వీప్ నోడల్ అధికారి ప్రయాణికులనుద్దేశించి మాట్లాడుతూ 13 న జరుగబోయే ఎన్నికల పర్వంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తప్పక ఓటేయాలని 18 సం.దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి, ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని అన్నారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు బస్టాండ్, రైల్వే స్టేషన్ లో "ఎన్నికల కౌంట్ డౌన్" కార్యక్రమాలు నిర్వహించడానికి జిల్లా స్థాయి స్వీప్ ప్రణాళిక నిర్ధారించబడింది. అందులో భాగంగా మల్లిఖార్జున చౌరస్తాలో వీడియో ప్రదర్శన తో పాటు ప్రయాణ ప్రాంగణాల్లో కళాజాత బృందం వారిచే చక్కటి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ కళాజాత బృందం వారు గీతాలాపనతో పలువురిని ఆకట్టుకున్నారు. "ఓటేద్దాం అన్న ఓటేద్దాము, భావి తరాలకు బాట వేద్దాం" అనే పాటతో ఓటింగ్ ప్రాధాన్యతను పాటల రూపంలో చక్కగా వివరించారు.కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మేనేజర్, ఆర్ పీఎఫ్ సిబ్బంది, ఆర్టీసీ రీజినల్ మేనేజర్, డిపో మేనేజర్ తో పాటు పలువురు సిబ్బంది సైతం పాల్గొన్నారు.కళాజాత బృందసభ్యులు,స్వీప్ నోడల్ అధికారి సిబ్బంది వెంకటేశం, మాసూం బాబా, సాధిక్ పలువురు ఓటర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలోని మూడు అసెంబ్లీ శాసనసభ పరిధిలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం పోలింగ్ కేంద్రాలకు జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాల బాలుర జూనియర్ కళాశాల జడ్చర్ల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాల నుండి భారీ పోలీస్ భద్రత మధ్య పోలింగ్ సిబ్బంది తమ యంత్రాలను వెంటబెట్టుకొని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన బస్సులలో తరలి వెళ్లారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మహబూబ్ నగర్ పట్టణం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఈ.వి.యం.,పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి.రవి నాయక్,ఎస్.పి.హర్ష వర్ధన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్మహబూబ్ నగర్ పట్టణం లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల లో దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం కు సంబందించి పార్లమెంట్ ఎన్నికల పంపిణీ కేంద్రం లో పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లు తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి.రవి.నాయక్ మాహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దేవరకద్ర నియోజకవర్గం కు సంబంధించిన అన్ని అంశాలను దగ్గర్నుండి ఉన్నత అధికారులు పరిశీలించారు.

ప్రజల్ని నిలబెట్టే చెట్టు కావాలి..

నిలబడ్డ చెట్లన్నీ మనవి కావు
గాలి వీచేవేవో కాయలు కాసేవేవో కనిపెట్టగలగాలి
నిలబడ్డ చెట్లన్నీ మనవి కావు ఓట్లు అడుగుతున్న చెట్లన్నీ మనవి కావు
కొన్ని కూల్చేటివి ఉంటాయి కొన్ని మధ్యలోనే అమ్ముడుపోయేటివి ఉంటాయి
వాటంతటికవే కూలిపోయేటివి ఉంటాయి.
కొన్ని ప్రాణం తీసేటివి ఉంటాయి
మన రాజ్యాంగాన్ని మార్చేటివి ఉంటాయి
ప్రజాస్వామ్యాన్ని బానిసను చేసేటివి ఉంటాయి
సంతలో నకిలివేవో నాణ్యతవేవో నమ్మకానివేవో
వెండివేవో రాగివేవో గుర్తించినట్లు
ధమ్మానికి చోటునిచ్చే చెట్టును గుర్తించండి
ఎప్పుడూ మోసపోవద్దు ఎప్పుడూ ఓడిపోవద్దు
ఒక్కసారైనా ప్రజలు గెలవాలి
ప్రతిసారి పెట్టుబడిదారుడే గెలుస్తున్నాడు
అవినీతిపరుడే శాసనమవుతున్నాడు
హంతకుడే కుర్చెక్కుతున్నాడు ..దొంగనే ధర్మధ్వజమైతున్నాడు
నిలువునా ముంచేవాడే మూలపురుషుడు అవుతున్నాడు
ఎప్పుడిట్లైందు కైతుందో ప్రతిసారి మాట్లాడుతున్నాము
మాట్లాడుకుంటూనే ఉన్నాము.
రాస్తూనే ఉన్నాము ఆడి పాడుతూనే ఉన్నాము
అయినా విఫలమవుతున్నాము
చైతన్యమంతా చెట్టు కింద మొలువని
మొక్కల్లా మాయమవుతున్నాము
నిప్పుల్లో ఎగతోయబడిపోతున్నాం
తడిలో మురిగిపోతున్నాము ఎండలో వాడిపోతున్నాము
ఆలోచించండి ప్రజలారా విజ్ఞతతో ఆలోచించండి!
రక్తాన్ని తాగుతున్న జలగలెవరు
రక్తాన్ని దానం చేస్తున్న మానవులు ఎవరు?
చెరువును నింపుతున్నది ఎవరు?
చెరువులో ఇండ్లు కట్టుకుంటున్నదెవరు?
న్యాయానికి రోడ్డును వేస్తున్నది ఎవరు
రోడ్డును తనింటికే మలుపుకున్నదెవరు ?
చెట్లెప్పుడుంటావిచెట్లెప్పుడూ పాడుతుంటావి
చెట్లెప్పుడూ అభయమిస్తుంటాయి
మనల్ని నిలబెట్టె చెట్టును గుర్తుంచుకోవాలి
కూరాడును ఎడంకాలితో తన్నే పాటకు చరమగీతం పాడాలి
ఊరును బొడ్రాయిలా నిలిపే ప్రజాదరువుకే మన ముదుండాలి

వనపట్ల సుబ్బయ్య
9492765358

ప్రజల్లో ఎన్నికల పట్ల ఆత్మ విశ్వాసం కోసమే కవాత్

- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్,


మహబూబ్ నగర్‌లో..

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రజల్లో ఎన్నికల పట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా ఆదివారం కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నందు పాల్గొని, ఎన్నికల బందోబస్తు పోలీసు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, తెలిపారు. ఈసందర్భగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఈవీఎంల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత తిరిగి ఈవీఎంలు లు స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. పోలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్ వుంటుంది కాబట్టి ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ప్రజలు క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పి) సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, శ్రీనివాసులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. ఆదివారం జిల్లాలో రేపు జరుగనున్న పోలింగ్ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలో ఉన్న 3 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి సెక్టార్ అధికారులు, పోలీస్ రూట్ ముబైల్ అధికారులు, ఆర్మ్డ్ అధికారులతో పోలింగ్ అధికారులను పోలింగ్ పరికరాలను పోలింగ్ లోకేషన్లకు పటిష్టమైన భద్రతతో తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రలైన మహబూబ్ నగర్ నియోజకవర్గం బాయ్స్ జూనియర్ కాలేజ్, దేవరకద్ర నియోజకవర్గం గర్ల్స్ జూనియర్ కాలేజ్ నందు మరియు జడ్చర్ల నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాల జడ్చర్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, ఎస్పీ గారు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సిబ్బందికి పోలింగ్ బందోబస్త్, భద్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిధిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగకు పటిష్టమైన భద్రత బందోబసు ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా 922 సివిల్ %ఊ% ఏ ఆర్ ఫోర్స్ జిల్లా 200 - కర్ణాటక గ్రేహౌండ్స్, 200 మంది సిబిడి డిపార్టెంట్, 270 మంది కేంద్ర బలగాలు, 150, 270 మంది కేంద్ర బలగాలు మొత్తం...1962 మందినీ



పోలింగ్ బందోబస్త్ కు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటర్లను ప్రభావితం చేసే ప్రజలను ప్రలోభాలకు గురి చేసే డబ్బులు, వస్తువులు వంచకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఇడుగుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు 144 చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నియమ నిబంధనలు ఉల్లంఘించి, ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించిన, అల్లర్లకు, గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలి

- అమరచింత తహసిల్దార్ షేక్ చాంద్ పాషా

నవతెలంగాణ - అమరచింత

నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలని అమరచింత తహసిల్దార్ షేక్ చాంద్ పాషా కోరారు. అమరచింత మండల పరిధిలో మొత్తం 22958 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.పురుషులు 11,243 మంది, స్త్రీలు 11,715 మంది ఉన్నారని తెలిపారు. కాగా మండల పరిధిలో 26 పోలింగ్ స్టేషన్ల లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఎన్నికల అధికారులు ఓటర్లను ఏమాత్రం విసిగించుకోకుండా ఓటర్లకు తగిన సూచనలు ఇస్తూ ఓటు హక్కును వినియోగించుకునేటట్లు అధికారులు సహకరించాలని కోరారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు అన్ని వసతులను కల్పించినట్లు షేక్ చాంద్ పాషా తెలిపారు. పోలింగ్ స్టేషన్లో ఏలాంటి గొడవలు రాకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ పోలింగ్ బూత్‌లలో నేడు జరుగునున్న పార్లమెం టు ఎన్నికల దృశ్య నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణం నుండి విధులు కేటాయించిన సిబ్బంది ఆదివారం సాయంత్రం తమ పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. .ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ కమిషనర్, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు వసతి ఏర్పాట్లు కల్పించడం జరిగింది . ఐటి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, పోలీస్ సిబ్బంది, సెక్టోరియల్ అధికారి ధర్మరాజు , పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ భద్రత మధ్య ఈవీఎంల తరలింపు

- ధైర్యంగా ఓటేయండి
- జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి
- ఎన్నికలకు పకడ్బందీ చర్యలు



నవతెలంగాణ - వనపర్తి

రేపు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈరోజు ఈవీఎంలను పంపిణీ కేంద్రం నుండి జిల్లాలో గల అన్ని పోలింగ్ కేంద్రాలకు భారీ భద్రత మధ్య తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, పోలీస్ అధికారులు సిబ్బంది అందరికీ భద్రత పరంగా సూచనలు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక్కో పోలీస్ అధికారిని నియమిస్తూ పంపిణీ కేంద్రం నుండి ఈవీఎంలకు రక్షణగా స్ట్రైకింగ్ ఫోర్స్ ను పంపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను నిష్పక్షపాతంగా శాంతియుతంగా జరిగేలా భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక పోలీసు అధికారి ఉంటారని, ఏటువంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించే లాగున పెద్ద సంఖ్యలో రూట్ మొబైల్ పార్టీలను నియమించడం జరిగినదని సెక్టార్ ఇన్చార్జిలనే కాకుండా ఒక్కో ప్రాంతానికి డీఎస్పీ స్థాయి అధికారులను నియమించినట్లు తెలియజేశారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో భారీ మొత్తంలో కేంద్ర ఆర్మ్డ్ బలగాలు స్పెషల్ పార్టీ పోలీసుల ద్వారా భారీ భద్రత విధించామని ఎన్నికలకు ఆటంకం కలగకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామని ఎవరికి భయపడకుండా ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

జ్ఞాపకార్థ కార్యక్రమానికి నాయకుల హాజరు



నవతెలంగాణ -మదనాపురం

కొత్తకోట మండల కేంద్రానికి చెందిన చీర్ల జేసిబి అరుణ్ తల్లి గత వారం రోజుల కిందట అనారోగ్యంతో మరణించింది.ఆదివారం కుటుంబ సభ్యులందరూ జ్ఞాపకార్థ కూటమిని ఏర్పాటు చేశారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ కొత్తకోట,మదనాపురం మండలాల కాంగ్రెస్ నాయకులు, ఆయా పార్టీల నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి పిజే బాబు,ఆయా మండలాల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,బోయేజ్,కృష్ణారెడ్డి,వడ్డే కృష్ణ,మహదేవన్ గౌడ్ ,ఖాజా మైనద్దీన్, తిరుపతి రెడ్డి,సాయిబాబ,తోకలి రవి, మహేందర్ నాయుడు,దేవేందర్,ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.

స్తంభానికి బైకు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ - ఆత్మకూరు




ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు వ్యక్తి మృతి చెందిన సంఘటన బయట పడింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న చింతకుంట మండలం గూడూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు (35) ఉపాధి నిమిత్తం గద్వాల జిల్లా అనంతపురం గ్రామంలో కూలీ చేస్తూ జీవనం గడిపే వాడనీ అయితే బంధువులు గూడూరులో చనిపోవటం వల్ల అంత్యక్రియల నిమిత్తం వచ్చి తిరిగిపోవు సందర్భంలో అమరచింత మండల పరిధిలోని మస్తిపురం ,చంద్రగడ్ మధ్యలో దారి పక్కన గల విద్యుత్తు స్తంభానికి బైక్ ఢీకొని బైక్ నడుపుతున్న అంజనేయులు తీవ్రంగా గాయపడి అక్కడే పడడంతో వెనక ఉన్న వారి బంధువు బిసన్న సమీప బంధువులకు ఫోన్ చేయడంతో వెంబడే ప్రమాద స్థలానికి చేరుకొన్న వారి బంధువులు గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆంజనేయులు మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతుడి బంధువులు బిసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ పేర్కొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలి

అమరచింత:నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలని అమరచింత తహసిల్దార్ షేక్ చాంద్ పాషా కోరారు. అమరచింత మండల పరిధిలో మొత్తం 22958 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు 11,243 మంది, స్త్రీలు 11,715 మంది ఉన్నారని తెలిపారు. కాగా మండల పరిధిలో 26 పోలింగ్ స్టేషన్ల లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఎన్నికల అధికారులు ఓటర్లను ఏమాత్రం విసిగించుకోకుండా ఓటర్లకు తగిన సూచనలు ఇస్తూ ఓటు హక్కును వినియోగించుకునేటట్లు అధికారులు సహకరించాలని కోరారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు అన్ని వసతులను కల్పించినట్లు షేక్ చాంద్ పాషా తెలిపారు. పోలింగ్ స్టేషన్లో ఏలాంటి గొడవలు రాకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోండి

- వనపర్తి అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజావత్



నవతెలంగాణ - ఆత్మకూరు

పార్లమెంటు ఎన్నికల దృశ్య పరిశీలన సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలో 35 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వాటిలో రెండు సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో ఇదివరకు 38 గురిని బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 60మందిని భద్రత సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఐదు మొబైల్ టీంలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి బందోబస్తుకు ఒక ఎస్ఐ, సీఐ పర్యవేక్షణ చేస్తారని ఆయన తెలిపారు. ఇటి కార్యక్రమంలో ఎస్సై నరేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్
- జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాలు, 32 రూట్లు
- భద్రతా దళాలతో పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది

నవతెలంగాణ - వనపర్తి

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం వనపర్తి జిల్లాలో జరిగే పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. ఎన్నికల నిర్వహణకు బయలుదేరిన పోలింగ్ సిబ్బంది, భద్రతా దళాల వాహనాలకు ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి జెండా ఊపి శుభాకాంక్షలు తెలుపుతూ సాగనంపారు. ఉదయం నుండి చిట్యాల మార్కెట్ గోదాములో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల అధికారి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో 307 పోలింగ్ కేంద్రాల్లో రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 307 పోలింగ్ స్టేషన్ లకు 32 రూట్ లు 16 కౌంటర్ లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అన్ని మెటీరియల్, ఈవియం లు తీసుకొని భద్రతా దళాల కట్టుదిట్టమైన మధ్య రూట్ ల వారీగా పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిరహించాలని ఆదేశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ రేపటి ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉదయాన్నే 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి అన్ని క్లియర్ చేసిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి పారదర్శకంగా ముగించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో చలువ నీడ తో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నేటి ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన వ్యక్తికే ధైర్యంగా ఓటు వేయాలని మీడియా ముఖంగా జిల్లా ప్రజలను కోరారు.





భద్రతా



అందంగా ముస్తాబైన పోలింగ్ కేంద్రాలు



నవతెలంగాణ - వనపర్తి

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా సోమవారం వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న ఎంపీ ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం, జిల్లా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యల మధ్య పకడ్బందీగా ఎన్నికల నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసింది. జిల్లా పరిధిలోని ఏడు మండలాల్లో మొత్తం 307 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాట్ నుంచి నేటి వరకు వివిధ రకాల వివిధ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు, నూతన ఓటర్లకు, యువతకు అవగాహన కల్పించారు. అందులో భాగంగానే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రత్యేకంగా కొన్ని పోలింగ్ స్టేషన్లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. పెద్దమందడి మండలం వీరాయిపల్లి పోలింగ్ స్టేషన్ నెంబర్ 68 సెంటర్ ఎదుట ఓటు విలువను తెలిపేలా హోర్డింగ్లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా కొబ్బరి ఆకులతో పందిర్లు వేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్పెట్ ను పరిచారు. మొత్తంగా పోలింగ్ కేంద్రాన్ని ముస్తాబు చేసి అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. అలాగే గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామంలోని పోలింగ్ కేంద్రం గేటు ఎదుట అందంగా రంగవల్లులతో తీర్చిదిద్దారు. చలువ పందిళ్లతో పాటు ఓటర్లకు ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగించేందుకు కొబ్బరి ఆకులతో చలవ పందిళ్లు వేసి, కార్పెట్ ను పరిచి ముస్తాబు చేశారు. అలాగే వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని, పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని చలువ పందిళ్లు, బెలూన్లు, కార్పెట్, పోలింగ్ కేంద్రంలో బెలూన్లు చీరలతో అందంగా ముస్తాబు చేసి మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దారు. ఇలా ఓటర్లను ఆకట్టుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించి, ఆయా మోడల్ పోలింగ్ కేంద్రాల్లో 100శాతం ఓటింగ్ పూర్తి చేయాలని ఆశిద్దాం.





ఉపాధి కార్మికుడిని పట్టించుకోని ఉపాధి సిబ్బంది

- ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేసి, మెరుగైన వైద్యం అందించాలి:తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

నవతెలంగాణ - పెబ్బేరు

శ్రీరంగాపురం మండలం నాగసాని పల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద జక్కని కుంట లో శనివారం పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలలో గోవిందమ్మ అనే మహిళకు నాలుగు ఫీట్ల ఎత్తు నుంచి మట్టి పెల్లలు విరిగి ఆమె కుడి కాలుపై పడ్డాయి.దీంతో మోకాలి కింద కాలు విరిగింది. పక్కలో ఉన్న కూలీలు కాలు విరిగిన గోవిందమ్మను తమ ఇంటికి చేర్చడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, పెబ్బేరు మండల కార్యదర్శి ఆర్. దేవన్న నాగసానిపల్లి గ్రామము బాధితురాలు కుటుంబాన్ని కి వెళ్లి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బృందానికి గోవిందమ్మ తనకు జరిగిన ప్రమాదాన్ని గురించి చెప్పడం జరిగింది. అదే రోజు సాయంత్రం తమ భర్త వచ్చిన తర్వాత కిరాయి వాహనముతో హాస్పిటల్స్ కు తీసుకువెళ్లి చూపించగా కుడికాలు మోకాలు కింది భాగం విరిగిందని రిపోర్టు ద్వారా డాక్టర్లు చెప్పారని చెప్పింది. తన ఆర్థిక పరిస్థితి బాగా లేక చికిత్స చేయించుకోలేక తిరిగి తన స్వగ్రామానికి రావడం జరిగింది అని చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద పనిచేసిన కూలీకి కాలు విరిగిన కూడా ఈజీఎస్ సిబ్బంది ఏమాత్రం కనికరం లేకుండా పట్టించుకోకుండా పని దగ్గరనే వదిలి రావడం జరిగింది. ప్రమాదం వల్ల కాలు విరిగిన గోవిందమ్మను ఈజీఎస్ సిబ్బందే అంబులెన్స్ ను తీసుకొచ్చి, ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేయాల్సిన బాధ్యతను విస్మరించి, తమ బాధ్యత కాదన్నట్టుగా వ్యవహరించడం ఈజీఎస్ చట్టం ప్రకారంగా విరుద్ధమని, కాలు విరిగిన గోవిందమను గాలికి వదిలేసాడం సరైన పద్ధతి కాదు. ఈజీఎస్ ఉన్నతాధికారులు గాని, మండల ఎంపీడీవో గాని ఏపీవో గాని ఆ కుటుంబాన్ని కనీసం పలకరించిన పాపాన పోలేదు. చట్టం ప్రకారంగా కూలీ పని చేస్తున్న గోవిందమ్మ ప్రమాదానికి గురైతే, ఇంత నిర్లక్ష్యం వహించడం ఈజీఎస్ ఉన్నతాధికారులకు తగని పని.ఆర్థిక స్తోమత లేని ఆ కుటుంబానికి తక్షణమే 50వేల రూపాయలు ఆర్థిక సహకారం చేసి, గోవిందమ్మను మెరుగైన వైద్య చికిత్సకు పంపాలని, గోవిందమ్మ కోలుకునే వరకు రోజువారీగా హాజరవేసి ఆమె బకాయి కూలి డబ్బులు తక్షణ విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు. ఉపాధి చట్టం కింద పనిచేసిన కూలి గోవిందమ్మను పట్టించుకోకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బాధితురాలు, వారి కుటుంబ సభ్యులతో సహా ధర్నా చేయవలసి వస్తుందని హెచ్చరిస్తున్నాం. పరమర్శించిన బృందం సభ్యులు ఆర్ దేవన్న, పరశురాం, హరీష్ తదితరులు ఉన్నారు.



భానుడి భగభగలు

- రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- మండుతున్న ఎండలు వడగాలులు
- తల్లడిల్లుతున్న ప్రజలు
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

నవతెలంగాణ - పెబ్బేరు

రోజురోజుకు పెరిగిపోతున్న ఉష్ణోగ్రతల వల్ల ఎండలు మండిపోతున్నాయి వాటికి తోడు వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత ఏడాది ఆశించిన వర్షాలు పడకపోవడంతో ప్రస్తుతం ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకపోవడం భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఎండలు నిప్పుల కొలిమిలా ఉన్నాయి. మార్చి నెల నుండి ఎండలు తీవ్ర రూపం దాల్చాయ్ పెళ్లిళ్ల సీజన్ కావడంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో బయట తిరగాల్సిన పరిస్థితి. ఉదయం 8 గంటల నుండి ఎండల తీవ్రత ప్రారంభమై సాయంత్రం ఆరు దాటినా కూడా వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బయటికి వెళ్లాలంటేనే వామ్మో ఎండలు అంటూ భయపడిపోతున్నారు. చల్లని పానీయాల వైపు ఆసక్తి చూపుతో కొబ్బరి బొండాలు కూల్ డ్రింక్స్ జ్యూస్ షాపుల వద్ద దప్పిక తీర్చుకుంటున్నారు. చల్లటి ఆరోగ్యకరమైన నీటిని తాగడానికి ఈఏడాది మట్టి కుండలు సైతం ప్రజలు ఎక్కువగా వినియోగించుకున్నారు. ఉపాధి హామీ కూలీలు పూట గడవడం కోసం మండుటలో సైతం పనులకు వెళ్ళక తప్పడం లేదు. ఎండ తీవ్రత వల్ల జాతీయ రహదారి నిర్మానుషంగా మారింది. గృహ వినియోగదారులు కరెంటు కోతలు లేకపోవడంతో ఫ్యాన్లు కూలర్లతో సేద తీరుతున్నారు దీంతో కొంత ఉపశమనం పొందుతున్నారు.



రోడ్డుపై సెగ పుడుతుంది



అవసరాల నిమిత్తం రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు రోడ్డు సెగ పుడుతుంది. మండుటెంతోపాటు వడగాలుల సైతం ఇబ్బందులు పెడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉన్నాయి.

ద్విచక్ర వాహనదారుడు రాముడు

తగిన జాగ్రత్తలు తప్పనిసరి



ఎండల తీవ్రత అధికంగా ఉండటం వల్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దాహం వేయక పోయినా వీలైనప్పుడల్లా నీటిని తాగాలి. తప్పని సరి ప్రయాణాల్లో తాగు నీటిని వెంట పెట్టుకోవాలి. నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు కూరగాయలను తినాలి. సన్నటి వదులుగా ఉండే లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. ఎండలో బయటికెళ్తే గొడుగు, టవల్, టోపీ ఉపయోగించుకోవాలి. ఆల్కహాల్ కాఫీ టీ తాగకపోవడమే మంచిది. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బయటికి వెళ్లాలి. వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు
ఆర్థోపెటిక్ వైద్యులు డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు తెలియ జేయడం ఏమనగా నేడు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని నాగర్‌కర్నూల్ ఎంపీటీసీల జిల్లా అధ్యక్షులు మంగి విజయ్ సూచించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో విద్యావంతుడు మేధావి నేటి సమాజానికి పేద విద్యార్థు లకు అందుబాటులో ఉంటూ పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ తన ఏడేండ్ల సర్వీసును వదులుకొని మనకోసం మన ప్రజల కోసం మన విద్యార్థుల కోసం రాజీనామా చేసి రాజకీయంలో వచ్చారన్నారు. కావున ఈ నియోజకవర్గంలో ప్రజలు అందరూ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కుల మతాలకు అతీతంగా అందరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని జనుంపల్లి గ్రామమాజీ ఎంపీటీసీ భర్త జోగు నాగయ్య శనివారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, నాగయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఓర్సు రామకృష్ణ, చెన్నయ్య, లక్ష్మన్, స్వామి, రామచంద్రయ్య, మల్లేష్, శివ శంకర్, రాంభూపాల్ యాదవ్ తదిరులు ఉన్నారు.

ప్రాచీన కళలను, కళాకారులను కాపాడుకోవాలి

- మాజీ సర్పంచ్ దండోద్కర్ అనిత నాగోజీ



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రాచీన కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ సర్పంచ్ దండోద్కర్ అనిత నాగోజీ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామంలో జరగబోయే శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవత నాటక ప్రదర్శనకు మాజీ సర్పంచ్ దండోద్కర్ అనిత నాగోజీ తనవంతు సహాయంగా రూ.5వేలు ఆర్థిక సాయం రేణుక ఎల్లమ్మ భక్త బృందానికి అందజే శారు. కార్యక్రమంలో అశోక్, రమేష్, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-ఉప్పునుంతల

అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం పిరాట్వానీపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తలిగింది. అచ్చంపేట పట్టణంలో డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా శ్రేయస్సు కోరుకునే మన ప్రాంత బిడ్డ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాయకత్వంలో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీతోనే పేదల అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరామని చెప్పుకొచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమా లకు ఆకర్షితులై ఆదివారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కేంద్రంలో రాహుల్ గాంధీతోనే ఈ దేశం ప్రజాస్వామ్యం రక్షించబడనని ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఇన్‌ఛార్జి శేఖర్ గౌడ్, గ్రామ నాయకులు చంద్ర మౌళి, వార్డ్ మెంబర్ తొలా మల్లయ్య, కృష్ణయ్య, గోరటి శంకర్, సమక్షంలో పార్టీలో చేరిన లక్ష్మణ్, నక్క వెంకట్ నారి, దొడ్ల తిరుపతయ్య, శ్రీను, పటేల్ అంజి, చిన్న ఆంజనేయులు, సత్యం, గంధం మహేష్, సాయిబాబు, మధమయ్య, దొడ్ల లింగమయ, దొడ్ల పొడుగు శ్రీను, తూముల శివ, ఆలూరి బల్బేంద్రి, తదితరులు పార్టీలో చేరారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ -బల్మూరు

నేడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేశామని తహసీల్దార్ శైలేంద్ర కుమార్ తెలిపారు. మండలంలో మొత్తం పోలింగ్ కేంద్రాలు 41 ఏర్పాటు చేశామని, ఎన్నికల విధుల్లో 170 మంది సిబ్బంది పాల్గొనన్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 35,027 ఉన్నారని, ఇందులో 17,727 ఓటర్లు పురుషులు ఉన్నారని, 17,300 మహిళా ఓటర్లు ఉన్నట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతలు పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై



నవతెలంగాణ - ఊరుకొండ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఊరుకొండ మండలంలో సోమవారం నిర్వహించే ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఊరుకొండ ఎస్సై వీరబాబు తెలిపారు. ఆదివారం ఊరుకొండ మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గల 22 పోలింగ్ కేంద్రాలను అందులో సమస్యాత్మకమైన ఊరుకోండపేట, మాదారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని పకడ్బందీగా ఏర్పాట్లు చేశామనీ ఎస్సై తెలిపారు.

హజ్రత్ సదరుద్దీన్ షా దర్గాను దర్శనం



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హజరత్ సయ్యద్ సద్రుద్దీన్ షా దర్గాను శనివారం రాష్ట్ర హజ్ సొసైటీ అధ్యక్షుడు సయ్యద్ ఖుస్రో పాషా దర్శించుకున్నారు. జిల్లా కేంద్రంలోని నాగనూల్ రోడ్డునగల సయ్యద్ సద్రుద్దీన్ షా దర్గాను ముతవల్లి షేఖ్ ఫహీం తో కలిసి ఫాతిహాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు వివిధ దర్గాలకు చెందిన ముతవల్లీలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కోసం ఫ్రెండ్స్ ఆర్థిక సాయం

నవ తెలంగాణ-వంగూరు



2007-08 సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి స్నేహితుడు ఉడుత వెంకటేశు వంగూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గతవారం రోజుల కిందట కల్వకుర్తి మండలానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆగి ఉన్న లారీకి ఢీకొనడంతో అక్కడికి అక్కడ మృతి చెందిన వెంకటేష్ కుటుంబానికి గుర్తించి భార్య జ్యోతి, పిల్లలు ప్రత్యూష, కోమలి రోడ్డుపైన పడకూడదని ఉద్దేశంతో మానవత్వంతో పదో తరగతి స్నేహితులందరూ మానవత్వంతో మనిషికి ఇంత అమౌంట్ అని జమ చేసుకొని రూ.46వేలు జమచేసి వెంకటేష్ కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటి చెప్పుకున్నారు. ఇలాంటి జరగరానిది జరిగినప్పుడు చేదోడు వాదోడుగా వెన్నుదండు ఉండి మానవత్వాన్ని చాటిన వారికే స్నేహం విలువ తెలుస్తుందని వారు చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో మధు, రాఘవేందర్, సతీష్, స్వామి, నవీన్, వెంకటేష్, రాజు, రమేష్, రంజితు, తదితర స్నేహితులు పాల్గొన్నారు.

పచ్చని కళాతోరణంలా పల్లె ప్రకృతి వనం

- ఎడారిగా ఉన్న బీడు భూమిని అరణ్యంలా..
- గ్రామపంచాయతీ కార్యదర్శి నాగారం శ్రవణ్ కుమార్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం మాధస్వామి నగర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం అత్యద్భుతంగా రూపుదిద్దుతుంది. గత మూడేళ్ల క్రితం ప్రారంభించిన ఈ పల్లె ప్రకృతి వనాలు చాలా గ్రామాలలో మొక్కలు ఎండిపోయి వనాలు గుర్తించలేని స్థితిలోకి చేరాయి. కానీ మాధవస్వామి నగర్‌లో మొక్కలు చిన్నపాటి అరణ్యంలా రూపుదిద్దుకుంది. అరణ్యం వెనకల గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రవణ్ కుమార్





కృషి, గ్రామ ప్రజల సహకారం వలనే బండల పలకలతో కూడినటువంటి ఐదు ఎకరాల విస్తీర్ణం గల బీడు భూమిని 2.40 రూపాయల ప్రభుత్వ వ్యయంతో పచ్చని కళాతోరణంలా రూపుదిద్ది గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు ప్రస్తుతం మొక్కలు ఏపుగా పెరిగి పచ్చద నం సంతరించుకుంది. ఆహ్లాదకరమైన వాతావరణం వలన ప్రజలు, చిన్నారులు సాయంకాలం వేళ అలా కాసేపు వనంలో ఆహ్లాదకరంగా గడుపుతున్నారు. ఈ వనం చుట్టూ పెద్ద సైజు మొక్కలు మధ్యలో వేప, జామ, కానుగా, పూల, పండ్ల మొక్కలను, ఔషధ మొక్కలను మొదలగు మొక్కలను నాటించారు. ప్రస్తుతం ఇవి ఏపుగా పెరిగి పచ్చదనం పుట్టిపడేలా కళకళలాడుతుంది. ఉపాధి హామీ కూలీల సహకారంతో వనంలో కలుపు మొక్కలను తొలగించి వనాని అత్యద్భుతంగా రూపుదిద్దారు. వేసే కాలం రీత్యా మొక్కలకు నీరు లేక ఎండిపోతుంటే ఈ గ్రామంలో మాత్రం గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు చొరవ చూపి సుమారు 400 మీటర్లు పైపులైను ఏర్పాటు చేశారు. అందువలన బీడు భూమిగా ఉన్నటువంటి ఆ ప్రదేశం మొక్కలు నాటిన తర్వాత ఒక వనంలా మారి అనేక పక్షులకు, సీతాకోకచిలుకులకు ఆవాసాలుగా రూపుదిద్దుకున్నాయి. పలు రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు ఉండడంతో వాటి యొక్క జీవావరణం కూడా అద్భుతంగా రూపుదిద్దుకుంటుంది.

మొక్కలు పెంచడంతో భావితరాలకు భవిష్యత్తు..



భూమి మీద జన సాంద్రత పెరిగేకొద్దీ అడవులను చెట్లను నరికి మానవాళి జననివాసాలను ఏర్పాటు చేసుకుంటుంది. ఇందుమూలంగా చెట్లు తరిగి మాన వాళికి పెను ప్రమాదంగా మారుతుంది. మొక్కలను పెంచడం వల్ల భావితరాలకు మనం మంచి పర్యావరణా న్ని రూపు దిద్దిన వాళ్ళుగా మారుతాం. అందుకే ప్రతి ఒక్కరూ రెండు ముక్కలు చొప్పున నాటితే పర్యావరణం ఎంతో అందంగా రూపుదిద్దుకుం టుంది. మనంకు కూడా ఎన్నో లాభాలు సమకూరుతాయి. గ్రామంలో ఉన్న ఎటువంటి సమస్యనైనా పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను.

- శ్రవణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, మాధవస్వామి నగర్ గ్రామ

నేడు పోలింగ్

- ఓటు వేయడం మన బాధ్యత
- ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఉదయం 7గంటల నుంచి 6గంటల వరకు ఓటేయొచ్చు
- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాలలో 100శాతం ఓటింగ్ జరగడానికి కృషి చేయాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్లు నిర్భయంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్నీ ఏర్పాట్లు చేసిందన్నారు. పార్లమెం ట్ సాధారణ ఎన్నికలు 2024, ఎన్నికల నియమావళి అమలులో భాగంగా జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు వేయాలని, దేశ పౌరులుగా ఎన్నికల్లో ఓటు హక్కుని వినియోగించుకోవడం మన బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు తమ ఓటు హక్కు వినియోగంపై సూచనలు సలహాలు ఇస్తూ నిర్భయం గా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటింగ్ జరిగే రోజు సెలవు దినం కాదని మనందరి ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయిం చే ఒక అపూర్వమైన రోజు అని ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతాయుతంగా ఓటు వేసి తమ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు. తద్వారా ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. 18ఏండ్లు దాటిన వారందరూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటుకు సంబంధించిన వివరాలను తెలుసుకోడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓటరు ఇన్ ఫర్మెష న్ స్లిప్ ఓటరుకు అవగాహన కల్పిం చడానికి మాత్రమే పనిచేస్తుందని, ఎపిక్ కార్డు కాకుండా 12రకాల ఒరి జినల్ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి ఓటరు పోలింగ్ కేంద్రాని కి తీసుకువెళ్లాల్సి ఉంటుందని తెలి పారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించామని, ఓటరు కార్డు స్లిప్పులు లేకపోయినా ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని తీసుకుని వెళ్లి ఓటు వేయాలని కోరారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకూ పోలింగ్ కొనసాగుతుందని, నిర్ణీత సమయంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అందరికీ ఓటు వేసేందుకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసే వరకూ సైలెంట్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లోని వనపర్తి, అలంపూర్, జోగులాంబ గద్వాల, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చం పేట్, కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పౌరుడు ఓటు వేయడం మరువొద్దని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిరంతరం పనిచేసే హెల్ప్ లైన్ 1950 నెంబరు ద్వారా, www.voters.eci.gov.in, www.ceotelengana.nic.in వెబ్‌సైట్ల ద్వారా ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఐఓఎస్ వినియోగదారులు యాప్ స్టోర్ నుంచి ఓటరు హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తమ పోలింగ్ కేంద్రం, బూత్ నెంబర్ తదితర వివరాలు తెలుసుకోవ చ్చునని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

- ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్





నవతెలంగాణ-కందనూలు/ కొల్లాపూర్

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,ఆదివారం పరిశీలించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించారు. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపడుతున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తాగునీటి వసతి, వైద్య శిబిరం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. పిఓలు ఏపీవోలు ఓపిఓలతో కూడిన బృందాలని హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది సరిచూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తన దృష్టికి తేవాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్‌ను నిర్వహించాలనీ చెప్పారు. ఉదయం 5గంటలకే మాక్ పోలింగ్ చేపట్టాలన్నారు. ఉదయం 7గంటలకు వాస్తవ పోలింగ్ ప్రారంభించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని నివేదించాలనీ అన్నారు. ఈవిఎంలకు ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా, ఏమైనా సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు నివేదించాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం నిబంధన ల మేరకు సీల్ వేసి రిసెప్షన్ కేంద్రాలలో అప్పగించాలనీ చెప్పారు. సజావుగా ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని ఎన్నికల సామాగ్రి పంపిణీ కి పగడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగిందని తెలిపారు ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.













ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తిమ్మాజిపేటలోని సీపీఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల సామాగ్రిని తీసుకొని సిబ్బంది ఆదివారం సాయంత్రం కేంద్రానికి చేరుకున్నారు మండల కేంద్రంలో ఉన్న పోలింగ్ బూత్లను ఎంపీడీవో వ్యవసాయ అధికారి కమల్ కుమార్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.





4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట-గద్వాల

సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

ఓటర్లు విధిగా.. ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ అజీజ్



ఊట్కూర్ : ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినిగించుకోవాలని ఎంపీజే రాష్ట్రఅధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీజే ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఓటును వృథా చేయకుండా ఓటు హక్కును విరిగించుకోవాలని సూచించారు. ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఓటు సెక్యులర్ ఉన్న వ్యక్తికి వేయాలని సూచించారు . 100శాతం ఓటును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర నాయకులు హమీదుద్దీన్ , సలీం , జిల్లా నాయకులు మన్సూర్ అలీ, షకీల్ , ఖాజీమ్ హుస్సేన్ తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు



మరికల్ : సోమవారం నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మరికల్ పట్టణంలో 8 బూత్‌లు ఉండగా ఎన్నికల సిబ్బంది వారి వారి బూత్‌లలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు. మరికల్ పట్టణంలో 241 బూత్ నుంచి 249 వరకు ఉండగా మొత్తం ఓట్లు 8365 ఓటర్లు ఉన్నారు. మరికల్ మండలంలో 17 గ్రామాలు ఉండగా మొత్తం ఓటర్లు 32,666 ఉన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఈ ప్రజలు, ఓటర్లు గమనించాలని ఎన్నికల అధికారులు తెలిపారు.

ఎన్నికలకు పట్టిష్ట పోలీస్ బందోబస్తు ..

- ఎస్పీ రితిరాజ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రితిరాజ్ తెలిపారు. శాంతియుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి 1200 మంది జిల్లా, రాష్ట్ర, కేంద్ర పోలీస్ బలగా లతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా...

అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సోమవారం (మే 13న) జరిగబోయే పార్లమెంట్ ఎన్నికలకు చేపట్టిన భద్రతా చర్యలను వివరించారు. జిల్లాలో పటిష్ఠమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. తద్వారా జిల్లాలోని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవా లన్నారు. జిల్లాలో 1200 మంది జిల్లా, రాష్ట్ర (టీఎస్ఎస్‌పీ శిక్షణ కానిస్టేబుళ్లు) కేంద్ర (3 కంపెనీల ఐటీబీపీ బలగాలు) పోలీస్ బలగాలతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 65 రూట్ మొబైల్స్, 25 క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్టీ) స్ట్రయికింగ్ ఫోర్స్/ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్/ అబ్జర్వేషన్ టీమ్స్‌లతో పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

జిల్లాలో పోలింగ్ కేంద్రాలు..

జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్‌లు 594, సాధారణ పోలింగ్ స్టేషన్లు 435 , క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 159.

స్వాధీన పరుచుకున్న వివరాలు..

ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు రూ. 1,56,76,860లు, లిక్కర్ 5344.095 లీటర్లు, అంచనా విలువ దాదాపు రూ.37,08,066లు ఇతర సామాగ్రి అంచన విలువ దాదాపు రూ. 7500లు, సీజ్ చేసినా నగదు,లిక్కర్,ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ రూ.1,93, 92,426లు, జిల్లాలో ఇప్పటివరకు 390 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. గతంలో ఎలక్టోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులతో పాటు అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. 32 ఎన్‌బీ డబ్ల్యూ ఎగ్జిక్యూట్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 04 నమోదైనట్లు వివరించారు.

లైసెన్స్‌డ్ ఆయుధాల డిపాజిట్..

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్స్ కలిగిన ఆయుధాలు అన్నియు డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 సీఆర్‌పీసీ అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగింది. ఇప్పటికే జిల్లాలోని మొత్తం 53 ఆయుధములు డిపాజిట్ కాబడినవి. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లోఎలాంటి భయం, వత్తిడి లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

- ఎస్పీ రీతిరాజ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రూట్ మొబైల్స్, పోలింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో పాటించాల్సిన అంశాలపై ఎస్పీ రితిరాజ్ పలు సూచనలు చేశారు. ఆదివారం జోగుళాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని బిరెళ్లి రోడ్డులోని ప్రియ దర్శిని మహిళ డిగ్రీ కళాశాలలోని ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో, ఆలంపూర్ ఎక్స్ రోడ్‌లో గల ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎస్పీ రితిరాజ్ డిస్ట్రిబుషన్ ప్రక్రియను పరిశీలించి ఎన్నికల విధులు నిమిత్తం వచ్చిన రూట్ మొబైల్ ఆఫీసర్స్ , పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులకు ఎన్నికల సందర్భగా పాటించాల్సిన నియమాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరు క్యూలో నిల్చొని వెళ్లేటట్లు చూసుకోవాలని , ఎవరికి కేటాయించిన విధులను వారు బాధ్యతగా నిర్వర్తించి పోలింగ్ సజావుగా జరిగేందుకు కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మండే వస్తువులు (అగ్గి పెట్టె,లైటర్...) లాంటి నిషేధించిన వస్తువులను ఎవరూ కూడా పోలింగ్ బూత్‌లోనికి తీసుకొని రాకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ సాయంత్రం 06:00 గంటల వరకు ఉంటుందని, ఆ తరువాత ఎవరు వచ్చిన లోపలికి అనుమతించకూడదని, ఒక వేళ అప్పటికే క్యూలో ఉంటె వారికి పోలింగ్ అధికారి టోకెన్స్ ఇవ్వడం జరుగుతుందని , వారిని మాత్రమే ఓటింగ్‌కు పంపాలని సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద అనుమానా స్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించినా లేదా ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే రూట్ మొబైల్ ఇన్‌చార్జి అధికారికి, స్థానిక పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని, అందుకు సంబంధిత అధికారుల అందరి ఫోన్ నంబర్లను ఫీడ్ చేసుకోవాలని సూచించారు. ఒక్కో అసెంబ్లీ నియోజక వర్గంనకు పోలీస్ నోడల్ అధికారులు ఉంటారని, అవసరమైతే సమస్యను బట్టి వారికి కూడా సమాచారం అందించాలని ఆదేశించారు. శాంతియుత , స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని , అలాగే ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.గుణ శేఖర్, డీ ఎస్పీ లు సత్య నారాయణ , శ్రీధర్, సత్యన్న, సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, డిప్యూటీ కమాండెంట్స్, సీఐలు, ఎస్ఐలు, ఆర్.ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికలకు.. సర్వం సిద్ధం

- నేడు పోలింగ్
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష





నారాయణపేటటౌన్ : సోమవారం జరిగే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు నారాయణపేట జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి సూక్ష్మ పరిశీలకులు, ఫైనల్ ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా, రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్, నారాయణపేట జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్షల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించారు. రెండు నియోజకవర్గాలలో పోలింగ్ కేంద్రాలకు రిజర్వుతో కలుపుకొని 171 మంది సూక్ష్మ పరిశీలకులను అసెంబ్లీ నియోజక వర్గాలకు కేటా యించారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 270, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 284 పోలింగ్ కేంద్రాలకు మొత్తం 2,624 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. నారాయణపేట నియోజకవర్గానికి 320 మంది ప్రిసైడింగ్ అధికారులు, మరో 320 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 640 ఓపీవోలను తీసుకున్నారు. మక్తల్ నియోజకవర్గానికి 336 మంది ప్రిసైడింగ్ అధికారులు, 336 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 672 మంది ఓపీవోలను తీసుకున్నారు. నారాయణపేట నియోజకవర్గంలో మొత్తం 2,36,182 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళలు 1,19,682 ఓటర్లు, పురుషులు 1,16,497 మంది ఉండగా, ముగ్గురు ఇతర ఓటర్లు ఉన్నారు. మక్తల్ నియోజకవర్గంలో 2,44,173 మంది ఓటర్లు ఉండగా వారిలో 1,19,809 మంది పురుషులు,1,24,363 మంది మహిళలు, ఇతర ఓటరు ఒక్కరు ఉన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలను మోహరింపచేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్ కెమెరాలు, అవసరమైన చోట వీడియో తీయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా నారాయణపేట నియోజకవర్గంలో మొత్తం 270 పోలింగ్ స్టేషన్లకు 31 రూట్లను, మక్తల్ నియోజకవర్గంలోని 284 పోలింగ్ స్టేషన్లకు 35 రూట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. హోం ఓటింగ్ కోసం నారాయణపేటలో 33 మంది దరఖాస్తు చేసుకోని 32 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మక్తల్‌లో 8 మంది దరఖాస్తు చేసుకోగా 8 మంది తమ ఓటు హక్కును తమ ఇంటి వద్దనే ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవలు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ద్వారా నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని ఫెసిలిటేశన్ సెంటర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి నారాయణపేట నియోజకవర్గంలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు, మక్తల్ లో 4 మోడల్ పోలింగ్ కేంద్రాలు, నారాయణపేటలో 5 మక్తల్ లోనూ మరో 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, నారాయణపేట, మక్తల్ నియోజ కవర్గాలలో ఒక్కో యువ ఓటర్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు రెండు నియోజకవర్గాలలో ఒక్కో దివ్యాంగుల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.







ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బీ.ఎం సంతోష్ విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్ని కలను పురస్కరించుకొని ఈ నెల 13వ తేదీన నిర్వహించిన పోలింగ్ కోసం పగడ్బందీగా అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలందరూ తప్పనిసరిగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఓటింగ్ శాతం పెరగడానికి సహకరించాలని కోరారు.జిల్లా ఎన్నికల అధికారి ఆదివారం గద్వాల అలంపూర్ అసె ంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు. 79-గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాలకు పీ.ఓ లు 303 , ఎ.పీ .ఓ లు 303, ఓ.పీ.ఓ లు 606 మొత్తం 1212 మంది ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా 244 మందిని కేటా యించి నట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లలో 44 మంది మైక్రో అబ్జేర్వేర్లను నియమించడం జరిగిందని, గద్వాల్ లో 34 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్‌కు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించడం జరిగిందని అన్నారు. వారికి ప్రత్యేక వాహనాలను, పోలింగ్ సిబ్బందిని తరలిం చుటకు 34 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 80- అలంపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 291 పోలింగ్ కేంద్రా లకు పీ.ఓ లు 291 , ఎ.పీ .ఓ ల 291, ఓ.పీ.ఓ లు 582 , రిజర్వు 236 మందిని కేటాయించడం జరిగిందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో 54 మంది మైక్రో అబ్జేర్వేర్లను నియమించడం జరిగిందని అన్నారు. గద్వాల్ లో 31 రూట్లను ఏర్పాటు చేసి ఒక్కో రూట్ కు ఒక్కో సెక్టార్ అధికారిని నియమించడం జరిగిందని అన్నారు. వారికి ప్రత్యేక వాహనాలను , పోలింగ్ సిబ్బందిని తరలించుటకు 31 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది సాయంత్రం ఆరు గంటల వరకు వారి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. కూలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద భోజన సదుపాయం, తాగునీరు, మరుగుదొడ్లు ఇతర సదుపా యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా పోలింగ్ సిబ్బందికి అవసరమైన టెంట్లు, కూలర్లతో పాటు మెడికల్ కిట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తదితర వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రశాంత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. ఓటు వేయడం అందరి బాధ్యత అని, జిల్లాలోని ప్రతి ఓటర్ స్వేచ్ఛగా తమఓటు హక్కును వినుయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలోని గద్వాల్ , అల్లంపూర్ నియోజకవర్గాల వారీగా వివరాలు.

గద్వాల నియోజకవర్గంలో పురుషులు 1,25,639 మంది, మహిళలు 1,30,978 మంది, ఇతరులు 11 మొత్తం 2,56,628 మంది ఓటర్లు . అలంపూర్ నియోజ కవర్గంలో పురుషులు 1,17,997 మంది, మహిళలు 1,21,074 మంది, ఇతరులు 08, మొత్తం 2,39,079 మంది ఓటర్లు. గద్వాల , అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి 767 ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 767 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, 1536 ఓ పీ ఓ లు, 138 మైక్రో అబ్జర్వర్స్ కు ఎన్నికల విధులు కేటాయించారు. బ్యాలెట్ యూనిట్లు 378 , కంట్రోల్ యూనిట్లు 378 , వీవీ ప్యాట్ లు 424 కేటాయించగా ఆలంపూర్ నియోజక వర్గానికి బ్యాలెట్ యూనిట్లు 363, కంట్రోల్ యూనిట్లు 363, వివిప్యాట్ లు 407 లను కేటాయించారు. గద్వాల్ , అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 594 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి గద్వాల్ నుండి 1456, అలంపూర్ 1400 పోలింగ్ సిబ్బందిని నియమించారు.

పకడ్బందీగా పోలీస్ బందోబస్తు : ఎస్పీ



నారాయణపేటటౌన్ : పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియో గించు కోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి ఈవీఎం బాక్సులు, పోలింగ్ సామాగ్రీ పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో సాయుధ పోలీస్ బలగాలతో ఎస్కార్ట్ తో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 1,300 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలో మూడు నియోజకవర్గాలను 62 రూ ట్‌లుగా విభజించి 553 పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు ఏర్పాటు చేశా మన్నారు. ఉదయం 6 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద సంసిద్ధంగా ఉంటారని , పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ సమస్యలు ఉన్న వెంటనే పోలీస్ వారు అక్కడికి చేరుకొని సమస్య పరిష్కరించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యేవరకు సోషల్ మీడియాపై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైన కంప్లైంట్ చేయాలనుకుంటే సీ-విజిల్ యాప్ నుంచి కంప్లైంట్ చేయాలని సూచించారు. జిల్లాలో ఎలక్షన్ కోడ్ మొదలు ఇప్పటివరకు రూ.1,48,96,300లు సీజ్ చేసి గ్రివియస్ కమిటీకి పంపిం చడం జరిగిందని, 3302.565 లిక్కర్ వాటి విలువ రూ.17,18,036 రూ విలువ గల లిక్కర్ సీజ్ చేసినట్లు తెలిపారు. గోల్డ్ 539.930 గ్రాముల బంగారం వాటి విలువ రూ.17,00,000 ఉంటుందని, 427 గ్రాముల వెం డి వాటి విలువ రూ.31,000 సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. 4,051 దుస్తులు వాటి విలువరూ. 2,32,500 ల విలువ గల దుస్తులు సీజ్ చేసి నట్లు పేర్కొన్నారు. ముందస్తు 785 మంది వ్యక్తులను బైండోవర్ చేసినట్లు వివరించారు. జిల్లా పరిధిలో ప్రజలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు పోలీస్‌లకి సహకరించాలని ఎస్పీ కోరారు.

విద్యాభివృద్ధికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఈ ప్రాంత వాసీ అయిన డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గెలిపిస్తే నాగర్కర్నూల్ ప్రాంతంతో పాటు విద్యాభివృద్ధి పేద పిల్లలు ఎంతో అభివృద్ధి చెందుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకోసం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉద్యోగాన్ని సైతం వదులుకొని నిస్వార్థంగా సేవ చేయడానికి ముందుకొచ్చిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ఆశీర్వదించాలని కోరారు. నాగర్కర్నూల్ అభివృద్ధి కోసం పాటుపడే ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంపీగా అర్హుడని , బలమైన అభ్యర్థి అని గెలిపిస్తే పార్లమెంట్లో నెంబర్ వన్ నాయకుడుగా నిలుస్తారని భాషా భావం సంపూర్ణ అవగాహన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఉందని అన్నారు. గురుకులాల పాఠశాలలను దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సెక్రెటరీగా పనిచేసి పది లక్షల మంది పిల్లలను అద్భుతంగా తీర్చిదిద్దిన ఆయన్ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందరి అన్నారు. ఆయన ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తారని అన్నారు. అబద్ధం హామీలు ఇచ్చి కాంగ్రెస్ గద్దెనెక్కి.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉన్న కాంగ్రెస్‌ను నిలదీయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో కారును గెలిపించాలని కోరారు. గుంపు మేస్త్రీకి మాటలు ఎక్కువ చేతలు తక్కువ అన్నారు. కారు గుర్తుకు ఓటేసి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ , నాయకులు పీ. స్వామి హుసేని కొత్త వెంకటేష్ సలావుద్దీన్ , కాశ్మ రాజు, కే సురేష్ , మన్యం టైగర్ నరసింహ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

